# భూకైలాస్

టాకీ గీతములు

## "ఓడియన్"

రికార్డులలో

| | | |
|---|---|---|
| CA. 1370 | దరియేదో నడువరే | — మాస్టరు విశ్వం (బాలగణపతి) |
| | యాయ లు సాగునె | — లక్ష్మిబాయి, నాగేంద్రరావు & సుబ్బయ్య నాయ్డు |
| CA. 1371 | సుమడోలి | — లక్ష్మిబాయి (మండోదరి) |
| | ప్రేమానందమయా | ,, |
| CA. 1372 | ఆఁ సురాపరేశా | — లక్ష్మిబాయి (మండోదరి) |
| | నా జన్మ నేటికి | — ,, |
| CA. 1373 | కమలా మనోహరి | — నాగేంద్రరావు (నారద) |
| | నారాయణహరి | — నాగేంద్రరావు & సుబ్బయ్య నాయ్డు నారద & రావణ |
| CA. 1374 | మహాదేవ | — సుబ్బయ్య నాయ్డు (రావణ) |
| | వనమాలి | — వరలక్ష్మి |

నేడే మీదగ్గర గ్రామఫోను డీలరుదగ్గర కొని విని ఆనందించండి.


సరస్వతీ స్టోర్సు

మౌంటురోడ్డు, .. మద్రాసు.


DEVI PRESS LTD., MADRAS.

# భూకైలాస్





(DI)STRIBUTED BY :—

**FAMOUS TALKIE DISTRIBUTORS**

**Mount Road, MADRAS.**


(ALL RIGHTS RESERVED.)

## నటీనట వర్గము

| | | |
|---|---|---|
| శ్రీ రాయప్రోలు సుబ్రమణ్యం | ... | శంకరుడు |
| ,, M. V. సుబ్బయ్య నాయుడు | ... | రావణుడు |
| ,, R. నాగేంద్రరావు | ... | నారదుడు |
| ,, మాస్టరు విశ్వం | ... | బాలగణపతి |
| ,, మునుకోట్ల సత్యనారాయణ | ... | మయాసురుడు |
| ,, M. సుబ్బన్న | ... | మహావిష్ణు |
| ,, P. రామచంద్ర రావు | ... | విభీషణుడు |
| ,, P. కృష్ణమూర్తి | ... | ప్రహస్తుడు |
| ,, హనుమయ్య గుప్త | ... | కుంభకరుడు |
| శ్రీమతి లక్ష్మిబాయి | ... | మండోదరి |
| ,, కమలాబాయి | ... | మాయాదేవి |
| ,, హైమావతి | ... | పార్వతి |
| ,, పార్వతీబాయి | ... | కైకసి |

### మండోదరి సఖీజనం

సరసీరుహం చంద్రిక కృష్ణవేణి పద్మా లలిత లక్ష్మికాంతం

పాటలు & మాటలు: కవితాకళానిధి బలిజేపల్లి లక్ష్మీకాంతకవి

### టెక్నీషియనులు.

| | | |
|---|---|---|
| ఫోటోగ్రఫీ | ... | ఆడియిరానీ |
| అసిస్టెంటు | ... | M. షన్ముగం |
| రికార్డింగు | | C. E. బిగ్స్, H. క్లార్క్ |
| సెట్టింగులు | ... | వట్టార్కర్ |
| అసిస్టెంట్సు | | S. C. గాంధీ, D. బార్ట్లీ |
| ఎడిటింగు | ... | M. V. రామన్ |
| అసిస్టెంట్సు | ... | K. D. జార్జి |
| డైరెక్షన్ అసిస్టెంటు | ... | R. K. మూర్తి |
| సంగీతము | | సరస్వతీస్టోర్సు ఆర్కెస్ట్రా |

డైరక్షన్ & ఎడిటింగు: సుందరరావు నడ్కర్ణి

తయారు:—

ప్రగతీపిక్చర్సు (మదరాసు) లిమిటెడ్

వారి స్టూడియోలో.

శ్రీ

# భూకైలాసము—(Bhoo Kailas)

## (కథా సంగ్రహము)

పడమటి - సముద్రతీరానవున్న శివక్షేత్రాల్లో గోకర్ణం చాలా పురాతన మైనది.

రావణాసురుని తల్లి కైకసి అనుదినం సముద్ర తీరాన ఇసుకతో శివలింగం ప్రతిష్ఠించి పూజిస్తూ వుంటుంది. ఒకనాటి పూజా సమయంలో లింగం పెద్ద కెరటంతో కొట్టుకుపోయింది. కైకసి, విచారిస్తూ తనయింటికి పోయింది.

రావణాసురుడు, ఇంద్రలోకంమీదికి దండెత్తి పోవుటకు ముందుగా, తల్లి ఆశీస్సులకై ఆమె మందిరానికి వస్తాడు. ఆమెవిచారకారణం తెలుసుకుంటాడు. సైకత లింగానికి బదులు శివుని ఆత్మలింగం సాధించి యిస్తానని శపథం చేసి తపోయాత్రకు వెళ్లుతాడు.

దారిలో రావణునికి ఎదురుపడి అతని ప్రయత్నము తెలుసుకొని, నారదుడు కైలాసమునకుపోయి పార్వతికి తెల్పెను.

రావణునికి పార్వతీదేవితో కూడా, పరమేశ్వరుడు ప్రత్యక్షమైనాడు. ఏవరమైనా సరే అడుగు ఇస్తాను అన్నాడు. ఇంతలో విష్ణుమాయ రావణుని శరీరంలో ఆవేశించింది. పార్వతి సౌందర్యానికి ముగ్ధుడై పార్వతినే తనకిమ్మని పరమేశ్వరుని ప్రతిబంధించినాడు. తప్పిందికాదు. సరే తీసుకు పొమ్మన్నాడు.

దారిలోమళ్ళీ నారదుడు సిద్ధం. పరమశివుని పత్ని తనకు పట్టమహిషి అయిందని బడాయిగొట్టేడు రావణుడు. అసంభవమన్నాడు నారదుడు. ఉభయుల తర్కము తీరా, చూచేసరికి పార్వతి ప్రళయ భయంకర భద్రకాళికగా కనిపిస్తుంది రావణునకు. వెంటనే కైలాసానికిపోయి భద్రకాళిని పరమశివున కప్పగించి, „శివశక్తి" „శివభక్తి" ఈ రెంటిలో ఏది బలవత్తర మో చూస్తానని, శపథం చేసి మరలిపోయినాడు రావణుడు నారదునితో కూడా.

మండోదరి మయాసురుని సుత. రావణుని వరించింది, అతడే తనకు తగిన భర్త అని స్థిరపరచుకొన్నది. సఖీజనంతో ఒకనాడామె

భూలోకానికి వచ్చి వన కేళిచేస్తూవుంది. ఆ సమయానికే రావణుడు, నారమునితో, కైలాసమునుండి వస్తూ, దారిలో నారీజనాన్నిచూచెను. నారదుడు మండోదరి వద్దకు పోయి, ఆమెను పాతాళముకున తరిమి; అవ్యక్తియే పార్వతి అనిన్ని, పరమేశ్వరుడామెను పాతాళం మయాసురునియింట దాచినాడనిన్నీ రావణుని నమ్మించి, వానిని పాతాళమునకు పిలచుకొనిపోయెను; తనపుత్రిక యని మయాసురుడు ఎంతచెప్పినా వినక పార్వతియేయని మండోదరిని రావణాసురుడు వివాహం చేసికుంటాడు.

రావణుడు వధూసహితుడై లంకను ప్రవేశించి తల్లికి నమస్కరిస్తాడు. కైకసి ఆత్మలింగము తెచ్చితివా అని కొడుకునడిగింది. శంకరుడు మోసగాడనిన్నీ అతని భార్యను పార్వతినే తనకు పత్నిగా తెచ్చినాననిన్నీ తల్లికి విన్నపంచేస్తాడు రావణుడు. మండోదరినిచూచి ఆమె పుట్టుపూర్వోత్తరాలన్ని తెలుసుకున్నది. రావణుడు మాయావిముక్తుడై, ఆత్మలింగము సాధించుటకైపోయి ఘోర తపస్సు ప్రారంభించెను. శివుడెంతవరకు ప్రత్యక్షము కాకపోతే, తనశిరస్సు ఖండించి శివునకు సమర్పిస్తాడు. వెంటనే శివుడు సాక్షాత్కరించి ఆత్మలింగము ప్రసాదిస్తూ లంకకు చేరేలోగా ఈ లింగమును నేలపై నుంచవద్దని మాత్రము హెచ్చరించి అంతర్థాన మౌవుతాడు. ఇంతలో నారద ప్రేరేపణచే విఘ్నేశ్వరుడు రావణుని వంచింప బోధిస్తాడు.

రావణుడు ఆత్మలింగముతో గోకర్ణ క్షేత్రప్రాంతాన బడిపోతుండగా సాయం సమయమైంది. చేతిలో ఆత్మలింగ ముంచుకుని సంధ్యవార్చుటకు వీలులేక, లింగమును క్రిందనుంచుటకును పాలుపోక, ఆలోచించుసమయానికే విఘ్నేశ్వరుడు - ఒక బ్రాహ్మణవటువుగా ఆమార్గాన వెళ్లుతుంటాడు. రావణుడు అతనిని బ్రతిమాలి ఆత్మలింగము వానిచేతికిచ్చి సంధ్యవార్చుకొనుటకై వెళ్లును. ఆ మాయవటువు ఆత్మలింగము నేలపైనుంచి పారిపోతాడు.

రావణుడు తిరిగివచ్చి నేలపైనున్న ఆత్మలింగమును తీసుకొనుటకు ప్రయత్నంచేసాడు, తన బలమంతయు వినియోగించి పెల్లగిస్తాడు. సప్తద్వీపాలతో భూమింతా తలక్రిందై పోయిందిగాని ఆత్మలింగం పదలనే కదలదు, మిగతకథ తెరమీదనే చూచితీరాలి.



## 1. పాట - కైకసి.

భువనైకజీవ - త్రిగుణానుభావ
రవి దివసనాథ - ఖరకరనమోస్తు॥
అంబరకేశ గిరిశా - పరమేశా
సాంబసదాశివ - హేజగదీశా
ఉమానాథపరి పాలయమాం॥

## 2. పాట - మండోదరి-చెలులు.

సుమడోలికేళీహేళీ
ఉయ్యాలో జంపాలో॥
కమ్మనిపూ తెమ్మెర ఆరె
కొమ్మరో మాధవుడేతేర॥
కైకోరే పూతలబ్రాల
వనలక్ష్మి మాధవలీలా
పరిణయమే - సఖులారా
రారే మల్లి యలారా
వేతేరే పూసరాలా॥

తోహరా

పాడగదే కోయిలరో
ప్రీతి మంగళగీతి
కీరకుమారీ శారికా
హారతి గైకొనరే—
శృతియీరే తుమ్మెదలారా
చైత్ర శుభాగమసంభ్రమలీలా
కేళీ నాట్యములాడి
తామరతూడుల చిమ్మనగ్రోవి
ప్రేమవసంతము లాడీ॥ ఉ ॥

### 3. పాట - రావణుడు

సాంబసదాశివ చంద్రకళాధర
శంభోశంకర సాధువశంకర
నీలకంధరా - గౌరీరమణా
పాలయమాం పరమేశా గిరిశా॥

### 4. పాట నారదుడు.

కమలామనో విహారి శౌరీ
గానసుధాలోలా - ధీరమురారీ॥
నీలనీరదశ్యామ శరీరా
నీరజోదరా - నిఖిలాధారా
తన్యనిరంజన నీరధిశయనా
వాసవాదిసుర వందితవిభవా
వాసుదేవ గోవిందముకుందా
కేశవవామన దామోదరహరి॥

### 5. రావణుని పాట.

శంభోశివలోకైకగురూ
శరణందేహి మహేశా
సాంబసదాశివశంభో
పరమోదారపరేశా
హరహర శివోహం॥
హాలాహలపాన వినీలగళా
కైలాసనివాస భవా
హర సాంబశివోహం

### 6. పద్యము - పార్వతి.

శా॥ అత్యాచారులచేత ధర్మవిలయంబై లోకమల్లాడుచో
ప్రత్యక్షంబయి శిష్టరక్షణమొనర్పన్ నీవుకావే హరీ!



సత్యత్రాణ పరాయణా! శివు మహేశత్వంబు సాధింపఁగా
దైత్యుండొక్క డహంకరించెనఁట ఈ దౌష్ట్యంబు వారింపవే॥

### 7. చూర్ణిక - రావణుడు.

శ్రీ సర్వమంగళా ముఖభాసురపూర్ణేందురుచి చకోరా-పరమపరాది రూప - పరాన్విత - పాపదూర-పావకవిలోచన - పన్నగహార-సత్పురా - నభోనగర హరణపటు నిటలాక్ష - మహానటనచల కులాచల శృంగ - మహి మోత్తుంగ - నిరఘ. నిరీహ, నిర్భయ, నిశ్చల, నిరాశ్రయ నిర్వికల్ప. నిష్క శంక - అమరమకుట తటఘటిత మణిగణ మహాప్రభావటల పరివృత శ్రీపాద నఖచంద్ర సాంద్రరుచి చంద్రికాపూర - త్రిశూలడమరుక కపాల మృగధర- మహానటనలీలా పరా - నగరాజసుతా మధురానన విధుబింబ చుంబనస్వీకృత పంచాననా - ఓం - నమశ్శంకరా, నమస్తే - నమస్తే - నమస్తే

### 8. పద్యము - శంకరుడు.

మ॥ తగదోయీ! దనుజేంద్ర! ఎంతవిపరీతంబోయి! లోకైక మా
తగదోయీ! జగదాదిశక్తి యిది భూతశ్రేణీకాధార భూ
తగదోయీ! శివశక్తికైవస మసాధ్యంబోయి! నీవాంఛ రో
తగదోయీ। మదవిభ్రమభ్రమ మనర్థంబోయి మాయామయా

### 9. పాట - మాయాదేవి.

నామాయానాటకమే జగతి
నటకులుజీవులు - నడుపగా
పటుమతినేనేగా - ॥నామాయా॥
ఆసలతోసదా ఊరించి
దోసములకు గుఱిగావించి
మానమణంచి - మతిమాయించి
మదనోన్మాదుల జేసెద ॥నా॥
నామాయామయ భువనములోన

బ్రహ్మేంద్రాదులు అణువులు
భూతకోటినా మహిమనెకాదే
జాతమగు మరి మాయమా ॥నా॥

## 10. పాట (డ్యూయట్) రావణ నారదులు.

రా—ఇదేకద పార్వతి, శివునిసతి॥
నా—ఘోరపిశాచి యిదేకాదా
రా—కనులులేవా
నా—కానగరావా
రా—భువనమోహిని కాదా - ఆహా
నా—కాదిది మాయావాహిని ఔరా
రా—సత్యము శైలకుమారీ
నా—బాపురెనీకిది మారీ
రా—కాదిదె నాకు మిటారీ ॥ఇదే॥

## 11. పాట - మండోదరి.

అనురూపరేఖా - ఇదేకా। నాథా
నీవిలాసరేఖా - ఇదేకా॥
నాజీవితాశా - జీవితేశా - నీవెకా॥
మూగతనంబేమీ - స్వామీ
ముచ్చటాడవేమీ - నాతో
జాణతనంబెమీ స్వామీ -
ముచ్చటాడవేమి - నాతో
భోగిప్రేమడోలీ - ఊపవేమీ
రావ:—నీవేకదనాహృదయేశ్వరవీ ప్రేమానందమయీ
బాలానామనసే యెఱుగవుగా
బేలా! నీమది వెతవిడుమా॥
మండో:—ప్రేమతపోనిరతి - నిన్నే - ఉపాసింతునోయీ నాథా
ప్రేమజ్యోతినీకైనిలిపి నివాళింతునోయీ నాథా।
ప్రాణపతీ నీలో - లీనమైనే పోదునో॥



## 12. పాట - మండోదరి.

దేవా! జీవా ధారా
దయరాదా - నాపైరాదా
ప్రేమానందమయా - సదయా
నా మనోరథము ఈడేర్పవుగా
నాగతినీవేకా - కరుణాధరణా!
కలలో లీలాగాధలతో నే
గడపెదనా నాజీవితము ॥ఇటులే॥

## 13. పాట (ట్రిప్లెట్) - మండోదరీ రావణ నారదులు.

నా—మాయలుసాగునె మాయెడల (నీ)॥
రా—మయసుతనని చమరాడెదవా
మం—ఈ పరిహాసము లేమీ - స్వామి
నా—నయగారివిలే
రా—నగకుమారీ
మం—మనవిని వినుమా - మయసుతయనుమా
నా—చాలుచాలు - మయసుతవా
రా—మేలుమేలు - గిరితనయా
మం—నేనా? గౌరిణ - కానేకోను॥

## 14. పాట - రావణుడు.

ఆహో - ఆహో - ఆహో -
ఓంశంభో శశిమౌళీ - పాపోహం - మాంపాహి -
ఏహి - పాహిమే కృపాందేహీ॥

## 15. పాట - గణేశభట్టు (వటుడు)

నడువరె అవుల్లార పొద్దూకిపోయింది పోరె
వడిపోపోండి గోమాతలారా
ఇలుసేరండి గోమాతలార -

గోదావరి, పాలవెల్లి
గోపి, గంగి నాగవెల్లి –
అంబాయంచు దూడలార్చు
బిరబిర సరిగా పోరె –
అడవుల తిరిగి
అలసితిరిగదే
అదనిదిపదరే
అమ్మల్లార ఊరుదారి
అయ్యవారుగాచినారు॥

## 16. పాట - గణేశభట్టు. (వటుడు)

దరియేదో చూచుకోరా
మేల్కోరా, తరింతువురా –
ఓజీవ మాయజీవా॥
ఏలా దురాశద్రోహి
దుర్మోహి – నశింతువురా
నిష్కామియైనగాని
నిర్వాణ మెన్న డేని
లేదోయ్, వికారీ – వికారీ – వికారీ ॥

## 17. రావణుడు - పాట

మహాదేవ, నీ మహామహిమనే
గ్రహింప నే పాటి,
మహాపరాధిని నను మన్నించితి
వహో క్షమాభరణ ॥మహా॥

సదాశివానీ పదాబ్జమే
సదా భజించుట స్వర్గము
జీవన్ముక్తికి మార్గమహో ॥మహా॥

సదాశివోహం సదాశివోహం చిదానందమూర్తి
స్మరహరశంభో శర్వస్వయంభో
హరహర గౌరీశా

## 18. మండోదరి - పాట.

నా జన్మ నేటికి ధన్యమాయె
నా మనోరథలతకుసుమించె ॥నా॥

ప్రాణేశుని దయకలిగెగా
నాదువలపుల లీలావనిలో
పూచినపూలను ప్రియసేవించెద ॥పా॥

విన్నారటే సఖిరో కన్నారటే అతని
ననుగనగా దయచేసెనటే
నామనోహరమూర్తి
హృదయపీఠి స్వాగదమొసగి
ప్రేమరాజ్యమునభిషేకింతు ॥నా॥



★

నవవసంత కోకిల కుమారి

కమలాబాయి

పాడిన గోపికాగీతములు

ఓడియన్‌లో

★

C. A. 1301 { మృదుమధు మురళి / కాచిచూచితినిలే }
C. A. 1319 { మృదుభాషణ / ప్రేమమయా }

అవి ఆనందించండి.